# పోరు

ఆకెళ్ళ సత్యనారాయణ మూర్తి



ష్ష ష్ష్ ఛీ ఛీఛీ

ఇస్టూ

భౌ భౌభౌ బౌ భౌభౌ

* * *

"ఏటా ఇసుగూ ఇదిల్చి కొట్టడ మూను? మొగుడెదవని. కాంత మన్నించడం నేర్చుకో."

"ఓసోస్ .. పవురసానికేం నోటు నేదు. లే . వుండు. తప్పుగో. ఏయీ— ఆ ముప్పయ్యీ యిచ్చెయ్. డబ్బు శానక పోతే ఆనక యిబ్బందవుద్ది."ధువ( ధువ( లాడుతూ వెళ్ళి గల్లాపెట్లోంచి మూడు పదులూ లాగేసుకుంది—లక్ష్మి.

'మొగుడెదవ' మంగపతి వెర్రి మొహం పెట్టి అవాక్కయిపోయాడు.

ఛెంగు ఛెంగున బజార్న పడిపోతున్న లక్ష్మిని చూసి 'గుడిసేటేసాలు నేర్పింది అనుకున్నాడు.

రోడ్డు చివర కు రి య న్ గుప్పు గుప్పు దమ్ముకొడుతూ లక్ష్మి కోసమే తచ్చాడుతున్నాడు.

"పదిపైసల నౌజిండియ్యి."

"అరపెట్టి సిగరెట్లు."

"సోడా కొట్టు."

"పిటీ కిళ్ళీ కట్టు."

బేరా లొచ్చిపడ్డాయ్. అన్నీ గబగబా అందించి మంగపతి మళ్ళీ రోడ్డు చివరకి దృష్టి సారించాడు.

కురియన్నూ, లక్ష్మి రిక్షా ఎక్కేశారు. రిక్షా ట్రాఫిక్ లో కలిసిపోయింది. రూపాయి నోటిచ్చి ఏదో అడిగిన వాడకం దారుని మంగపతి "ఛిల్లర్లేదు" అని కసిరి కొట్టాడు.

ఇది ఆమధ్య మాట.

* * *

ష్ ష్ష్ ఛీ ఛీఛీ

ఇన్టూ

ఛా ఛాఛా .ఛౌ ఛౌఛౌ

* * *

సుఖనివాస్ కాఫీ హోటలుకీ, మంగపతి కిళ్ళీబడ్డీకి దాదాపు ఒకటే వయస్సు. రెండేళ్ళు.

మంగపతి అంతకు మునుపు ఏం చేసేవాడో తెలీదు. నలభయ్యో పడిలో పడ్డ అతనికి వయసొచ్చిన కూతురుంది. పెళ్ళాం సంగతి వేరే చెప్పక్కర్లేదు. కురియన్‌తో రిక్షా ఎక్కి బజారు వెళ్ళిం దనుకున్నామేం—అదే—లక్ష్మి—మంగపతి పెళ్ళాం. మంగపతి ముసలి వాలకం పడిపోయాడుగాని, లక్ష్మి మాత్రం రివట్లాగ నువ్వా నేనా అనేట్టుగానే వుండి పోయింది.

సుఖనివాస్ ప్రొప్రైటర్ భోగారావ గారు. మనిషి ఇక్కడుంటే అయన బొజ్జ అక్కడెక్కడో వుంటుంది. ఏణ్నార్ధం పైచిలుకి హోటలు నడిపి ఓ పొద్దున అకస్మాత్తుగా మూసిపారేశా రాయన బయట బోర్డు కట్టారు. 'సుహానా— ఏయిర్‌కండిషన్డు త్వరలో వేచి చూడండి' అని.

భోగారావు గారి హోటలుని బట్టే ఆ రోడ్డుకు రద్దీ. అక్కడ ఇంకో ఆకర్షణ ఏదీ లేదు. హోటలు మూత పడ్డంతో మంగపతి వ్యాపారం దెబ్బతింది. అయి పోయిన సరుకులు మళ్ళీ తెచ్చిపెట్టేందుకు తోక లేవడంలేదు. ఏ రోజు అమ్మకం డబ్బులు ఆ రోజు జరుగుబాటుకీ ఇంకా ఏమన్నా చిల్లర మిగిలితే అది లక్ష్మమ్మ రొంటి నుండే సంచీలోకీ కటాకటి చాటాబొటీగా తయారైంది పరిస్థితి. వాడకందార్లు అప్పులు తీర్చడం మాట అటుంచి అరువులు జోరుచేస్తున్నారు. ఆ హోటలు సర్వర్లు. క్లీనర్లు మరీను. కొందరు గైరు హాజరైపోయారు.

భోగారావు గారికి సిరి అందుకుంది సిరి అతని తెర మొహంలోనూ భారీబొర్ర లోనూ లేదు. అతని భార్య ధనలక్ష్మిది అదృష్టం.

ఈ శాల్తీని చూసి తీరాలి. మగాడై వుండాలేగాని, ధనలక్ష్మిని చూశాడంటే 'ఓ చూపు చూసేయాలి, అనిపించి తీరు తుంది.

పెద్ద హోటలు కట్టడానికిగాను కొందరు పెద్ద పెద్ద ఆసామీల చేతులు, నోళ్లు తడిపి

తడిపి, ధనలక్ష్మిని తార్చి భోగారావుగారు లోను పుట్టించుకొచ్చారన్నది. ఆ నోటా ఈ నోట నా న్తున్న భోగట్టా.

సుహానా ఏయిర్‌కండిషన్డ్ హోటలు అవతరించడానికి కొన్ని నెలలు పట్టింది. ఈలోగా

"అయినోడికీ కానోడికీ నువ్విలా అరువు విచ్చుకుంటూ పోతావుంటే నివరికి పిప్ప సేతికొ స్తంది" కూ క లే స్తూ నే వున్నాడు మంగపతి.

కానీ లక్ష్మి మొగమాటాలు లక్ష్మివి. ఆ మలయాళీ సప్లయరు కురియన్నంటే దానికి మనసు.

"ఆ డెవరనుకుంటున్నావ్? అయి దంతస్తుల ఒటేలు ఎదురుగ్గా అంపట్టం లేదూ. రేపొద్దున అది ఇప్పారంటే— ఆడికి దాంట్లో పని. నువ్వా నీ కొట్టూ అన్నీ కలిపినా, ఆడికి ఓ పూట దొరికే పై డబ్బులపాటి వుండవు" అంటూ లక్ష్మి మంగపతి మాట ఎద్దేవా చేస్తూనే వుంది.

చవకబారు సిగరెట్లు, బీడీలు మాత్రమే మంగపతి బడ్డీలో ఇప్పుడు దొరుకు తూన్నది. మందు నీళ్ళకూ్కడా అతగాడికి పైసలు అంకటంలేదు.

ఓరోజు చక్కగా ముస్తాబై మిస మిస లాడిపోతూ వచ్చింది మంగపతి కూతురు. కేరేజి ఇచ్చేసి "శనేమాకెడు తున్నా—మేట్నీకి" అంది.

"బోర్డు పాసుల్లేవు. ఆ నాయాళ్ళు బోర్డు లివ్వడం మానేశారు. వున్న ఒక్క బోర్డు పాసూ ఆ నా కొడుకు కురియను గాడి కిచ్చింది నీయమ్మ" మంగపతి విసుగు కోపం కూకలేశాడు.


# శ్రీ బాలాజీ వైద్యశాల




సెక్సు స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర
మార్వాడి గుడివద్ద; ఫోన్: 551, తెనాలి (ఎ.పి.)
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

## దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అతి సంభోగం వలన అంగము చిన్నదై సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట. శుక్ల నష్టము, నపుంసకత్వము. (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది. స్వప్నలు), హెర్నియా (గిలక), కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టుద్వారా కూడా నయం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులకు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి. క్షయ, ఉబ్బసమునకు ఉచితం. రండి.

బ్రాంచీలు:—తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరవబడును.




"నాకు నీ పాసేం అక్కర్లేదు. నాకాడ రెండ్రూపాయలున్నాయ్ ఎంచక్కా. కురియన్నే ఇచ్చాడు."

"ఆడు నీ కెందుకిచ్చాడు? ఎప్పుడిచ్చాడు?"

"ఎప్పుడో ఇచ్చాడు. ఆ వూసు నీ కెందుకు?"

"మీ అమ్మేదే? రానేదు పొద్దుణ్ణించీను??"

"అమ్మా కురియనూ కలిపి యాడకో పోయారు. రెండు. పోకుండలెట్టు."

పోకుండలు తీసుకుని రివ్వున వెళ్ళిపోయింది సుబ్బులు.

'ఇదీ తయారైందీ' అనుకున్నాడు మంగపతి.

మనసులో కురియను మెదిలాడు. 'నే నింటికాడ లేనప్పుడు ఈ నాయాలు వస్తూండడన్న మాట. ఈ నంజకి ఆ రవిడీవెదవతోఏం పని . ? ఇది . నంజై పోయిందా?. . ఈ కుర్రముండ కూడా ' ఎన్నో అనుమానాలు. శంకలు. సందేహాలు.

* * *

ష్....ష్ష్....ఛీ....ఛీఛీ

ఇన్టూ

భొ ..భొభొ....భొ....భొభొ

* * *

'సుహానా—ఎయిర్‌కండిషన్డ్' ప్రారంభోత్సవం. ఓ సినీనటిమణిగార్ని రావించారు భోగారావుగారు. ఓ మంత్రిగారూ వచ్చారు. ఆహూతులైన ప్రముఖుల సమక్షంలో భోగారావుగారు సుహానా రూపంలో కోటికి పడగెత్తారు. ధనలక్ష్మి భోగారావుగారు కూడా ప్రారంభోత్సవ సభా వేదిక నలంకరించారు. భోగారావుగారు అలా ఎదిగిపోయారు.

సుహానా హోటలు భవంతి లోపలే ధనలక్ష్మిగారి దూరపు బంధు వొకాయన అద్దాల షో కేసులతో ఓ సిగరెట్ బంక్ కం ఫ్యాన్సీషాపు పెట్టాడు. మంగపతి చెవిన పడిందా విషయం.

కొట్లో సరుకులు నిండుకున్నాయ్. గత సాయంత్రమనగా బజారుకెళ్ళిన లక్ష్మి ఇంతవరకూ అయిపూ అజా లేదు. సుహానా హోటల్లో కురియన్ తిరుగుతూనే వున్నాడు. కూతురు సుబ్బులు

## కవిత.....ఒక్కటే!

గాలి అలిగింది!
నీరు అలిగింది!
భూదేవి అలిగింది!
శ్రీదేవి అలిగింది!
అలగనిది, కలగనిది
కవితాత్మ ఒక్కటే!
ఊళ్ళు విడిపడ్తాయి!
బీళ్ళు విడిపడ్తాయి,
నొసళ్ళు ముడిపడ్తాయి!
నోళ్ళు మండిపడ్తాయి!
మదినుంచి విడిపడనిది,
మాడి మసి కానిది;
మానవత్వాన్ని కోరుకునే
మహనీయ కవిత ఒక్కటే!
చెట్టు ఒరిగిపోతున్నది!
గుట్ట విరిగిపోతున్నది!
పుట్ట పట్టు సడిలిపోతున్నది!
ఛెప్పన్న కాలాల్లోనూ,
చెనగి పోనిది;
విప్పి చెప్పలేని
కవితా మాధురి ఒక్కటే!
అణువణువులో;
రేణువులో;
మానవ గీతాన్ని
ఆలపించే వేణువులో;
వేవనలో, వేదంలో;
యువ జనతా
నవ నాదంలో;
నర్తించేదీ, అనువర్తించేదీ
అమల మోహనమౌ
కవిత ఒక్కటే!

—వై వియల్యాన్

నిన్న మధ్యాహ్నం అనగా కేరేజి ఇచ్చి పోయింది. తల్లీ కూతురూ నిన్న రాత్రి కూడా యింటికి రాలేదు. ఈ పొద్దుణ్ణించీ అతగాడు వస్తే కురియన్ని పిలిచి 'నా ఆడది ఏమైంద'ని వాకబు చేయడానికి మంగపతి మనసు ఒప్పుకోలేదు.

సాయంత్రమైంది. చీకటిపడుతోంది.

కొట్లోవున్న చిల్లర బిళ్ళలన్నీ పోగు చేశాడు మంగపతి. ఉజ్జాయింపుగా ఐదు, రూపాయ లుంది మొత్తం.

'ఏమైనా సరే మందేసేయాలి' తీర్మానించుకున్నాడు.

కొట్టు కట్టేసి బయల్దేరాడు

పీకదాకా పీపా పట్టు పట్టేశాడు

ఇప్పు డింటికెళ్ళి దాని పని పడదాం నిశ్చయించుకుని ఇంటిముఖం పట్టాడు నడపడం అతనివల్ల కావడంలేదు. తూలి పోతున్నాడు. పొద్దుణ్ణించీ గంజినీళ్ళయినా ముట్టలేదు. అడుగుతీసి అడుగు వెయ్యడం అతని శక్యం కావడంలేదు.

మంగపతి పడిపోయాడు

మంగపతి ఇంటిదగ్గరి పాకల్లో వుండే రిక్షా అతనొకడు ఇంటికి పోతూ పోతూ రోడ్డుమీద పడున్న మంగపతిని రిక్షాలో వేసుకున్నాడు. మంగపతి తెగ పేలుతున్నాడు.

రిక్షా అతను కూడా మందుమీదే వున్నాడు.

మంగపతి పరిస్థితి చూపి — 'ఏటో ఎదవ తాగుడూ ఈళ్ళు. పావలా సరుకేసి పడిపోతారు. దమ్ముల్లేనపుడు ఏసుకోడం మానేయాలి. అంతే! ' నసుక్కుంటున్నాడు.

జ్యో...

రిక్షా మంగపతి ఇంటి దగ్గర ఆపాడు. మంగపతి రిక్షాలోంచి వురికేసి కింద పడ్డాడు.

"లక్ష్మమ్మొదిన లేదా? ఇల్లు తాళం పడి వుంది?"

"ఏం? నీకూడా పని పడిందా దాన్తో?" మంగపతి వురిమాడు.

"ఏం లేదు. కొంచెం డబ్బివ్వాల్లే."

"అప్పిచ్చావా?"

"అప్పు కాదెహే. ఓ బాపతు లెక్క రావాల్లే," అంటూ రిక్షా తిప్పుకుని "సర్లే ఒత్తా" రిక్షా ఆసామీ వెళ్ళిపోయాడు.

"ఆగు."

ఒక్క ఉదుటన లేచి వెళ్ళి రిక్షా అతని చొక్కాపట్టుకున్నాడు మంగపతి.

"చెప్పు.. అదెంత డబ్బివ్వాలి? ఎందుకివ్వాలి?" నిలదీశాడు.

"నిన్న రేతిరి నాడ్డింగ్ కాడ బేరం ఒప్పజెప్పాను. కమిసన్ ఆనక యిస్తానంది." ఒళ్ళు మండి గుట్టురట్టు చేశాడు రిక్షా అతను.

"ఆయ్" మంగపతి గాండ్రించాడు. "పిలు ఆ పింజారీని పిలు. నీ నెత్తిన ఓ సోడాబుడ్డి, దానినెత్తిన ఓ సోడాబుడ్డి బద్దలకొట్టేయాలిప్పుడ్నేను. పిలు"

"ఏదీ ఇంటికాడ నేదుగా! బాగానే వుంది. రెండు సోడాబుడ్లు నీనెత్తినే బద్దలేసుకో. మద్దెన వూరోళ్ళ మీద పడతా వేంటీ?" అంటూ మంగపతిని ఓ తోపు తోసి "మంచికి రోజుల్లేవు" అనుకుంటూ రిక్షా వేసుకొని వెళ్ళిపోయాడు రిక్షా అతను.

మంగపతి మళ్ళీ పడిపోయాడు.

దీపం వెలగని ఎలక్ట్రిక్ స్తంభం పూత పుచ్చుకుని లేవబోయాడు. స్తంభం వచ్చి నొసటికి కొట్టుకుని గాయం చేసిందిగాని ఆసరా ఇవ్వలేదు. మంగపతి గురించి పట్టించుకొనే దిక్కు దిగనారిపోయింది.

* * *

నాల్రోజులు పోయాక .

కొట్లో కూర్చుని గోళ్ళు గిల్లుకుంటున్న మంగపతిని గెంటించేసి కొట్టుని అయిన కాడికి అమ్మి పారేసింది లక్ష్మి.

అదే క్షణంలో మంగపతిని 'ఒగ్గేసింది.'

పాత ఇల్లు ఖాళీ చేసింది. పేటలో పెంకుటిల్లు ఒకటి అద్దెకుచ్చుకుంది. ఈ ఇంట్లో కూతురు సుబ్బులుతోపాటు ఇంకో అయిదుగురు ఆడపిల్ల లుంటున్నారు. కురియన్ అస్తమానం వచ్చి పోతూంటాడు. రిక్షాలు 'పాసెంజర్ల'ని దింపుతూ వుంటాయ్. తీసుకు వెడుతూ వుంటాయ్.

మంగళపతి జాల్లేడు. సుహానా హోటలు ముందు చెయిజాపుతూంటే కురియన్నూ అతని సహచరులు ఓసారి తన్ని తగిలేశార్ట. నెలకావస్తోందీ వైనం తెలిసి.

సుహానా ఏయిర్ కండిషన్డు ప్రభ వెలిగిపోతోంది. భోగారావుగారికి ఒంట్లో బాగుండడం లేదు. ఒంట్లో కొవ్వు పెరిగిం

వంటున్నారు డాక్టర్లు గంగ వెర్రులెత్తిం చేసే ధనలక్ష్మిగారి పొంక బింకాలు నానాటికీ పెచ్చు పెరిగిపోతున్నాయి

హోటలు సుహానా భవంతిపైన ఇంకో ఐదంతస్తులు వెలుస్తున్నాయ్ 'సఫర్‌బార్ అవతరించబోతోంది భోగారావుగారు పాపం లాగ ఎదిగెదిగిపోతున్నాడు. పుణ్యాత్ముడు'

సుహానా హోటలుకి వెనకతట్టున ఓ మురుగు గొండె వుంది హోటలు మురు గంతా ఇక్కడే వుంటుంది పందిగుంటల మీద కుక్కలు రాజ్యమేలుతూవుంటాయ్' పబ్లిక్ కన్వీనియన్స్‌గా మానవసేవ చేసు కుంటోందాగొండె

హోటలు దొడ్డిగుమ్మంలోంచి ఇద్దరు కుర్రాళ్ళు బకెట్లకొద్దీ విస్తళ్ళు తెచ్చి గొండెలో పారేసి పోయారు కుక్కలు మూగబోతున్నాయ్ మూడు మానవా కారాలు వాటిని భకొడుతూ అదిలిస్తు న్నాయ్ ఎవడికి అందిన ఎంగిలి విస్తళ్ల వాడు లాగేసుకుంటున్నాడు కుక్కలు మాత్రం ఏం తక్కువ తిన్లేదు వాళ్ళతో లడాయికి దిగుతున్నాయ్

"ష్ ష్‌ష్ ఫ ఫఫ"

ఇస్టూ

"భౌ భౌభౌ భౌ భౌభౌ"

సమాజీవనంలో సమరం

అప్పుడెప్పుడో రూపాయినోటిచ్చి ఏదో సరుకడిగితే "చిల్లర్లేదు" అంటూ కసిరి కొట్టిన మంగపతి ***